ప్రజాశక్తి
మంగళవారం 6 జూన్ 2023

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : ఎస్పీ

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

భవిష్యత్తు తరాల మేలుకోరి పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఎస్పీ ఎస్.వి.మాధవరెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయం సమీపంలోని పరేడ్ మైదానం సోమవారం నాడు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో పర్యావరణ పరిరక్షణ ఎంతో ఆవశ్యకమైనదని చెప్పారు. ప్రతి వ్యక్తీ దీనిని తనవంతు బాధ్యతగా భావించి మొక్కలు నాటాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమవంతు కషి చేయాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ కార్యాలయం ముందు, కాలనీల్లో నివాసాల ముందు మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ విష్ణు, ఎఆర్‌డి ఎస్పీ విజయ్ కుమార్, పుట్టపర్తి డీఎస్పీ వాసుదేవన్, రూరల్ సిఐ జయనాయక్, ఏఆర్‌ఆర్‌ఐలు, టైటస్, శ్రీశైలం రెడ్డి, నారాయణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అధికారం మాటున ఆక్రమణ..!

- రూ.7 కోట్లు విలువజేసే ప్రభుత్వ స్థలం కొట్టేసే కుట్ర
- కబ్జా ప్రయత్నాలు జరుగుతున్నా స్పందించని 'రెవెన్యూ శాఖ'
- ఆక్రమణదారులకు అధికారులు సహకరిస్తున్నారనే విమర్శలు
- ప్రభుత్వ స్థలంలో బోర్డులు ఏర్పాటు చేయాలంటున్న సిపిఎం, ప్రజాసంఘాలు

అనంతపురం జిల్లా కేంద్రానికి అనుకున్న ఉన్న బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో స్థలాలు ధరలు అధికంగా ఉన్నాయి. జిల్లా కేంద్రంతో సమానంగా ఇక్కడి స్థలాలకు ధరలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ భూములపై అధికార పార్టీ నేతలు కన్నేశారు. అధికారం ఉండగానే వాటిని కాజేయాలనే కుట్రలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌కు ఎదురుగా ఉన్న రూ.7 కోట్ల విలువజేసే 0.71 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికార పార్టీ ముఖ్య నేతల బంధువులు కొట్టేసేలా పథకం రచించారు. అధికారులపై ఒత్తిళ్లు తెచ్చి ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకునేలా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది.

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ముందు ఉన్న ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురవుతోంది. ఇప్పటికే వంకలు, రోడ్లు ఆక్రమణకు గురవుతున్నా రెవెన్యూ అధికారులు స్పందించడం లేదనే విమర్శలు ఉన్నాయి. అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు అధికారులు తలొగ్గి ఆక్రమణలకు సహకరిస్తున్నారనే వాదనా బలంగా విన్పిస్తోంది. ఇప్పటికే ఇందిరమ్మ కాలనీ, గాంధీనగర్‌లో రోడ్డును ఆక్రమించి కొందరు నిర్మాణాలు చేపట్టారు. తాజాగా పోలీసు స్టేషన్ ముందు ఉన్న ప్రభుత్వ స్థలం ఆక్రమణ చేసిన అధికార పార్టీ నాయకుని వియ్యంకుడు, అధికార పార్టీ నాయకుని అన్న ఇద్దరు ఈ స్థలాన్ని ఆక్రమించేలా ప్రణాళిక రచించారు. బుక్కరాయసముద్రం గ్రామ సర్వే నెంబరు 539-2, 540-2లో 0.71 ఎకరాలు ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో ఉంది. గతంలో ఈ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలని సిపిఎం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టడంతో అధికారులు దానిని అసైన్డ్‌మెంట్ భూమిగా రికార్డుల్లో నమోదు చేశారు. ప్రస్తుతం ఈ భూమిని కాజేసేందుకు అధికార పార్టీ నాయకులు ఎత్తులు వేస్తున్నారు. ఇది ప్రభుత్వం స్థలం అని తెలిసేలా అధికారులు బోర్డులు ఏర్పాటు చేయాలని గతంలో ప్రజలు, ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేసినా అధికారులు ఆ మేరకు చర్యలు తీసుకోలేదు. దీంతో ప్రస్తుతం ఆ స్థలం ఆక్రమణ కోరల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. పోలీసు స్టేషన్ వద్ద స్థలాన్ని ఆక్రమిస్తున్నారన్న దానిపై పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నా రెవెన్యూ అధికారులు దీనిపై ఎలాంటి స్పందనా వెల్లబుచ్చడం లేదు.

ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఇప్పటికే వంకను ఆక్రమించి పెద్ద భవనాలు వెలిశాయి. ఓ అధికార పార్టీ నాయకుడు ఏకంగా 5 మరుగుదొడ్లను నిర్మించాడు. రోడ్డును ఆక్రమించి అందులో బండలు, ఇతర వ్యాపార కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నారు. ఇవన్నీ మండల రెవెన్యూ అధికారుల కళ్లెదుటే జరుగుతున్నా వారు మౌనంగా ఉంటుండడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కోట్ల విలువజేసే ప్రభుత్వ స్థలాలను కాపాడలేని నిస్సహాయ స్థితిలో అధికారులు ఉన్నారనే భావన ప్రజల్లో వ్యక్తం అవుతోంది.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడండి

బుక్కరాయసముద్రం మండలం కేంద్రంలోని పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న సర్వే నంబరు 539-2, 540-2లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొందరు అధికారాన్ని అడ్డుపెట్టుకుని కబ్జా చేయాలని చూస్తున్నారు. రెవెన్యూ అధికారులు దీనిపై స్పందించాలి. ఆ స్థలం ప్రభుత్వ భూమి అని తెలిసేలా అందులో బోర్డు పెట్టాలి. మండల కేంద్రంలో ఇతర ప్రాంతాల్లో జరిగిన ప్రభుత్వ భూముల కబ్జాపైనే విచారణ చేపట్టి వాటిని స్వాధీనం చేసుకోవాలి.

ఆర్. కుల్లాయప్ప, సిపిఎం మండల కార్యదర్శి.

దొరికిందే కొంత.. రికవరీ పిసరంత..!

- ఉపాధి హామీ అవినీతి వసూలు మొక్కుబడే
- మూడున్నర శాతంలోపే రికవరీ



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉపాధి హామీ పథకంలో ఎక్కడైనా అవకతవకలు జరిగితే పట్టుకుని నివారించేందుకు వీలుగా సామాజిక తనిఖీని నిర్వహిస్తారు. ఈ సామాజిక తనిఖీ చేపట్టే సమయంలోనూ అనేక రకాలైన ఒత్తిళ్లు వస్తూంటాయి. వీటన్నింటినీ అధిగమించి ఎంతోకొంతైనా ఉపాధి హామీలోని అక్రమాలు, అవకతవకలను గుర్తించడం జరుగుతుంది. ఇందులో నుంచి కూడా రికవరీ చేసేది మరీ పిసరంతగా ఉంటోంది. గుర్తించిన దాంట్లో నాలుగు శాతం కంటే తక్కువగానే రికవరీ ఉంటుండటం గమనార్హం.

జిల్లాల పునర్విభజన జరగక ముందు 2021-22వ సంవత్సరంలో 31.30 శాతం పంచాయతీల్లో సామాజిక తనిఖీలు జరిగాయి. ఉమ్మడి జిల్లా పరిధిలో 1048 గ్రామ పంచాయతీలున్నాయి. వీటిల్లో 328 పంచాయతీల్లో సామాజిక తనిఖీలు జరిగాయి. ఇందులో 6905 సమస్యలను గుర్తించారు. గుర్తించిన సమస్యల్లో 2070 మాత్రమే చర్యలు తీసుకున్నారు. అంటే 29.98 శాతంపై చర్యలున్నాయి. ఇక ఆర్థిక అంశాలకు వస్తే రూ.8.64 కోట్లు అవకతవకలు జరిగినట్టు సామాజిక తనిఖీల్లో తేలింది. ఇందులో నుంచి తిరిగి రికవరీ చేసింది కేవలం రూ.29.31 లక్షలు మాత్రమే. అంటే కేవలం 3.39 శాతం మాత్రమే రికవరీ ఉంది. ఇక ఆర్థిక చెల్లింపుల్లో నిబంధనలు పాటించనవి చూస్తే రూ.16.35 కోట్లు ఉన్నాయి. వీటిని ఏ మేరకు సరిచేసారన్నది ప్రశ్నార్థకంగానే ఉంది. ఈ మొత్తం వ్యవహారంలో ఇద్దరిపై ఎఫ్‌ఐఆర్‌లు నమోదవగా, 53 మందికి జరిమానాలు విధించారు. 56 మందిపై శాఖపరమైన చర్యలకు ఉపక్రమించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి వచ్చే సరికి రెండు జిల్లాలుగా ఉంది. అనంతపురం జిల్లా వరకు చూస్తే 577 పంచాయతీలున్నాయి. వీటిల్లో 577 పంచాయతీల్లోనూ అడిట్ జరిగింది. 4211 సమస్యలను గుర్తించారు. 89వాటిపై మాత్రమే చర్యలున్నాయి. అంటే రెండు శాతం వాటిపై కూడా చర్యల్లేవు. రూ.2.27 కోట్లు అవినీతి జరిగినట్టు తేలింది. ఇందులో రూ8.73 లక్షలు వసూలు చేశారు. రూ.95.87 లక్షలు నిబంధనలకు విరుద్ధంగా నిధుల మళ్లింపులు జరిగాయి. ఇక సత్యసాయి జిల్లాకు వచ్చే సరికి 471 పంచాయతీలున్నాయి. అన్నింటిలోనూ సామాజిక తనిఖీ జరిగింది. రూ.81.49 లక్షలు అవినీతి జరిగినట్టు గుర్తించారు. ఇందులో రికవరీ చేసింది కేవలం రూ52,454 మాత్రమే. అంటే మొత్తంలో 0.28 శాతం మాత్రమే వసూలైంది. ఇక నిబంధనలకు విరుద్ధం జరిగిన చెల్లింపులు రూ.48.49 లక్షలయితే రూ.43,925 రికవరీ చేశారు. ఇలా సామాజిక తనిఖీల్లో అవకతవకలు బయటపడినా చర్యలు మొక్కుబడిగానే ఉంటున్నాయి.

చర్యలు తీసుకోవాలి

ఉపాధి హామీ పథకాన్ని కూలీలకు పనులు కల్పించే లక్ష్యంతో తీసుకొచ్చారు. ఇందులో అక్రమాలు ఏమైనా ఉంటే కట్టడి చేయడానికే సామాజిక తనిఖీని తీసుకొచ్చారు. ఇందులో గుర్తించిన వాటిపై అధికారులు చర్యలు తీసుకోవాలి. నిధుల దుర్వినియోగం అవకుండా కూలీలకు న్యాయం జరిగే విధంగా ఉంటుంది. అదే విధంగా డబ్బులు కాజేసిన వారి నుంచి రికవరీ చేయాలి.

కృష్ణమూర్తి,
ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి.

నాణ్యతగా అర్జీలకు పరిష్కారం

- ఒకే సమస్యపై పదేపదే వినతులు రాకుండా చర్యలు తీసుకోండి
- కలెక్టర్ పి.అరుణ్ బాబు

ప్రజాశక్తి-మడకశిర

అర్జీదారుల సమస్యను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ అరుణ్‌బాబు

జగనన్నకు చెబుదాం స్పందన అర్జీలు పదేపదే పునరావృతం కాకుండా ఒకే సారివాటికి నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ పి.అరుణ్ బాబు తహశీల్దార్లనుమ ఆదేశించారు. సోమవారం నాడు జిల్లా స్థాయి స్పందన కార్యక్రమాన్ని మడకశిర పట్టణంలోని వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఇందులో స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి, పెనుగొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌ఒ కొండయ్యతో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి అర్జీలను స్వీకరించారు. మడకశిర నియోజకవర్గం వ్యాప్తంగా 384 అర్జీలను ప్రజలు అదించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్డీవో, తహశీల్దార్ల లాగిన్‌లలో ఉన్న రీఓపెన్ అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. అర్జీని వెంటనే పరిశీలించి దానికి పరిష్కారం చూపాలన్నారు. పరిష్కరించలేకపోతే ఎందుకు పరిష్కరించలేక పోతున్నామన్న వివరాలను అర్జీదారునికి తెలియజేయాలన్నారు. ఆర్డీవోలు వారి పరిధిలో రీఓపెన్ అవుతున్న అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి నాణ్యమైన నివేదిక, పరిష్కారం జారీచేసే విషయంలో తహశీల్దార్లకు తగువిధంగా సూచనలు జారీ చేయాలన్నారు. చాలామంది ప్రజలు సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి వస్తున్నారన్నారని, అలాంటి వారికి స్థానికంగా ఆయా మండలాల్లో జరిగే స్పందన కార్యక్రమాల్లో అర్జీలు ఇచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. గహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని హిందూపురం మున్సిపల్ కమిషనర్, చిలమత్తూరు హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఒ విజయ్ కుమార్, హౌసింగ్ పీడీ చంద్రమౌళి రెడ్డి, పీఆర్ ఎస్‌ఈ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డీఆర్డీఏ పీడీ నరసయ్య, డిపిఒ విజయ్ కుమార్, డిఎంహెచ్ఒ డా॥కష్ణారెడ్డి, డిసిహెచ్‌ఎస్ డా॥ఎంటి.నాయక్, డిసిఒ కష్ణ నాయక్, జిల్లా పరిశ్రమల అధికారి చాంద్‌బాషా, చేనేత జౌళి శాఖ ఏడీ రమేష్, పట్టుపరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ రషీద్ ఖాన్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : కలెక్టర్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, కాలుష్యాన్ని నియంత్రించడం ప్రతి ఒక్కరి బాధ్యతని కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. సోమవారం మడకశిర పట్టణంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జిల్లా సామాజిక అటవీ విభాగం, కళాశాల ఎన్‌సిసి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తిప్పేస్వామితో కలిసి చెట్లు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఒ రవీంద్ర రెడ్డి, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమకుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ మురళీకష్ణ, మంజుల, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రాగి విస్తీర్ణం మరింత పెంచాలి

జిల్లాలో రాగి పంట విస్తీర్ణం మరింత పెంచాలని కలెక్టర్ అరుణ్‌బాబు పేర్కొన్నారు. సోమవారం మడకశిరలో వ్యవసాయ, పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లాలో రాగి సాగు విస్తీర్ణంపై అవగాహన సదస్సు గోడ పత్రికలను ఎమ్మెల్యే తిప్పేస్వామితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాగి విస్తీర్ణాన్ని మరింతగా పెంచాలని రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ప్రభుత్వం రేషన్‌కార్డుదారులకు మూడు కిలోల రాగులు ఇచ్చేందుకు చర్యలు తీసుకుందని, ఈ మేరకు అవసరమైన రాగులను జిల్లాలో పండించేలా రైతులకు ప్రోత్సాహం అందించాలన్నారు. ప్రభుత్వం నుంచి కూడా రాగి పంట సాగు చేసే రైతులకు చేయూతను ఇవ్వనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డిఒ సుబ్బారావు, పెనుగొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఒ కొండయ్య, సివిల్ సప్లయ్ అధికారి అశ్వర్థనాయక్ పాల్గొన్నారు

సమస్యను ఎమ్మెల్యేకు వివరిస్తున్న మహిళ

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కదిరి టౌన్ : పట్టణంలోని 24వ వార్డులో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నజీమ్ మున్నీసా సాదిక్, మాజీ వైసిపి సమన్వయకర్త ఇస్మాయిల్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు 428 మంది గైర్హాజరు

ప్రజాశక్తి-కొత్తచెరువు

పదవ తరగతి సప్లిమెంటరీకి సంబంధించి సోమవారం నాడు ఇంగ్లీష్ పరీక్ష జరిగింది. జిల్లావ్యాప్తంగా ఈ పరీక్షకు 428 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు ఏడి నాగరాజు తెలిపారు. 871 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 443 మంది హాజరయ్యారని చెప్పారు. ఎలాంటి ఇబ్బందులూ లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

తాగునీటి సమస్యపై దళిత కాలనీవాసుల నిరసన

ప్రజాశక్తి మడకశిర రూరల్

మండలంలోని గౌడనహళ్లి గ్రామానికి చెందిన దళిత కాలనీవాసులు తాగునీటి సమస్యపై నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామంలో ఉన్న బోరుబావికి సంబందించిన నీరు బిసికాలనీకి తిప్పుకోవటంతో తమకు నీటి కష్టాలు ఏర్పడ్డాయన్నారు. తమ కాలనీకి నీరు రాకపోవటంతో వ్యవసాయ బోరుబావులను ఆశ్రయిస్తున్నామని వాపోయారు. తమ కాలనీకి నీరు సరఫరా చేయడంలో సర్పంచి నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దళితకాలనీకి తాగునీరు అందేలా చూడాలని వారు కోరుతున్నారు.

సమస్యను వివరిస్తున్న కాలనీవాసులు

రైతులకు అందని సబ్సిడీ వేరుశనగ

రైతు భరోసా సిబ్బంది నిర్లక్ష్యం

ప్రజాశక్తి-రొళ్ల

మండల పరిధిలోని కాకి గ్రామ పంచాయతీ రైతు భరోసా కేంద్ర సిబ్బంది నిర్లక్ష్యంతో రైతులకు సకాలంలో సబ్సిడీ విత్తన వేరుశనగ అందడం లేదు. దీంతో గ్రామానికి చెందిన రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌బికె ఎంపిఒ నిర్లక్ష్యం కారణంగానే రైతులకు సకాలంలో విత్తన వేరుశనగ అందడం లేదన్న విమర్శలు వినపడుతున్నారు. ఇక్కడున్న సిబ్బంది సెలవు పెట్టడంతో ఇన్‌ఛార్జి ఎంపిఒగా ప్రసాద్‌బాబును అధికారులు నియమించారు. అయితే ఆయన సమయానికి కార్యాలయానికి రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనికాకి గ్రామపంచాయతీ వైస్ సర్పంచి రాజు విమర్శించారు. ఆయన రోజువారి విధులకు 11, 12 గంటల మధ్య హాజరవుతున్నారని దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిధంగా సోమవారం విత్తన వేరుశనగ లోడ్ రాగా విత్తన నాణ్యతను పరిశీలించకుండా దించారని ఆయన ఆరోపించారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని సకాలంలో రైతులకు విత్తన వేరుశనగ అందించాలని ఆయన కోరారు.

ఉపాధి కూలీలకు పేస్లిప్‌లు ఇవ్వాలి

ప్రజాశక్తి - చిలమత్తూరు

ఉపాధి కూలీలకు పే స్లిప్‌లు, వేసవి అలెవెన్స్ ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఫిరంగి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.ఉపాది కూలీలకు ఎంత కూలి పడుతుందో తెల్పకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. వేసవి కాలంలో పని చేసే ఉపాది కూలీలకు గతంలో అదనంగా కూలీ వేసేవారని వాటిని తొలిగించడం దారుణమని అన్నారు. వీటితో పాటు పని ప్రదేశంలో టెంట్లు, మజ్జిగ, తాగునీరు, ప్రథమచికిత్స కిట్ లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కూలీలకు ఇవ్వాల్సిన పనిముట్లు వారికి పంపిణీ చేయకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారని అన్నారు. ప్రాజెక్టు డైరెక్టర్ పనిముట్లు పంపిణీ చేయాలని సూచించిన స్థానిక ఉపాధి ఎపిఒ నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. రెండు రోజులలో పంపిణీ చేయకపోతే ఎంపిడిఒ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

గడువులోగా సర్వే పూర్తి చేయాలి

హిందూపురం : ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా అమ్యూనిటి సెక్రేటరీలు నవరత్నాలు అందరికి ఇళ్లు పథకంలో భాగంగా నిర్మాణం చేస్తున్న ఇడ్ల సర్వేను పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం సెక్రేటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్యూనిటీ సెక్రేటరీలు పురపాలక సంఘంలో కోట్నూరు, కొటిపి లే అవుట్‌లలో చేపట్టిన గృహ నిర్మాణాలు వేగ వంతంగా పూర్తి జరిగే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం నవంబర్ 18లోగా పూర్తి చేయాలని గడువు విధించిందని, దాని లోపు నిర్మాణాలు పూర్తి జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్, మున్సిపల్ అధికారులు, సచివాలయ సెక్రేటరీలు పాల్గొన్నారు.

'పురం'లో ట్రాఫిక్ అస్తవ్యస్తం

ప్రజాశక్తి-హిందూపురం

శ్రీ సత్య సాయి జిల్లాలోనే హిందూపురం అతి పెద్ద పట్టణం. దీంతో ప్రభుత్వం హిందూపురం పట్టణానికి ప్రత్యేక ట్రాఫిక్ స్టేషన్‌ను ఏర్పాటు చేసి, ఇద్దరు ఎస్ఐలు, మరో ఇద్దరు ఎఎస్‌ఐలతో పాటు ఏడుగురు హెడ్ కానిస్టేబుళ్ళ, నలుగురు కానిస్టేబుళ్లు ఐదుగురు హోంగార్డులను నియమించారు. స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నిబందనలు ఉల్లంఘనలో నెలకు దాదాపు 1500 కేసులు వరకు నమోదు చేసి, రూ.1లక్ష వరకు జరిమానాలు విధిస్తున్నారు. ట్రాఫిక్ సిబ్బంది కేసులు నమోదులో చూపిస్తున్న శ్రద్ద ట్రాఫిక్ నియంత్రిచడంతో చూపించడం లేదు. దీంతో అసలు పురంలో ట్రాఫిక్ స్టేషన్ ఉందా...లేదా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిత్యం గాంధీ. సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, సబ్‌రిజిస్టర్ కార్యాలయం ముందు ట్రాఫిక్ అస్తవ్యస్తంగా ఉన్నప్పటికి ఎవరు పట్టించుకోవడం లేదు.హిందూపురం పట్టణం అంటే వాణిజ్య పురం...హిందూపురం పురపాలక సంఘ జనాభా దాదాపు 1.70లక్షలు ఉంది. దాదాపు 50 వేల వరకు నివాస గృహాలు ఉన్నాయి. ప్రతి ఒక్కరు ఏదో ఒక వాహనాన్ని వినియోగిస్తున్నారు. విద్యార్థులు సైతం కళాశాలలకు వెళ్లాలంటే ద్విచక్రవాహనాలను వినియోగిస్తున్నారు. వీరితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల వారు సైతం నిత్యం ఎదో ఒక పని మీద పట్టణానికి వస్తుంటారు. ఈ లెక్కల రోజుకు లక్షకు పైగా వాహనాల రాక పోకలు జరుగుతాయి. ఈ వాహనదారులందరు ట్రాఫిక్ నిబందనల మేరకు నడిచే విధంగా చూడాల్సిన ట్రాఫిక్ పోలీసులు జరిమానాలకే పరిమితమయ్యారన్న విమర్శలున్నాయి. ట్రాఫిక్ ఎస్ఐలతో పాటు వన్‌టౌన్ సిఐలు అవగాహన లేని నిర్ణయాలతో మరింత ట్రాపిక్ సమస్య ఏర్పడుతోందని పట్టణ ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. పెనుకొండ రోడ్డులో జిల్లా ప్రభుత్వ అసుపత్రి ఎదురుగా తహశీల్దార్, కోర్టులకు అనుసందానంగా ప్రధాన రోడ్డులో ఎప్పటి నుంచే మార్గం ఉంది. దీనిని డివైడర్లు ఏర్పాటు చేసి మూసి వేశారు. దీంతో మేళాపురం వైపు నుంచి అసుపత్రి రావాలంటే అంబేద్కర్ సర్కిల్ వద్ద వాహానాలను తిప్పుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇక్కడ ట్రాఫిక్ జాం అయితే అసుపత్రికి వెళ్లాల్సిన వారు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అత్యవసర సమయంలో అంబులెన్స్‌లో ఎవరినైనా తీసుకోచ్చిన సమయంలో ట్రాఫిక్ జామ్ అయితే వారి ప్రాణాలు గాలిలో కలసి పోతాయి. పరిగి రోడ్డు నుంచి పెనుకొండ రోడ్డుకు కలుపుతు చర్చి రోడ్డు ఏర్పాటు చేశారు. దీనిని వన్‌వే చేశారు. అయితే ఇక్కడ సిబ్బందిని ఏర్పాటు చేసి నియంత్రణ చేయాల్సి ఉంది. అయితే పోలీసులు సగం రోడ్డుకు పైగా బారీ కేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో పట్టణంలో ట్రాపిక్ అస్త వ్యస్తంగా మారింది.

సిబ్బంది ఉన్నా ఇబ్బంది తప్పడం లేదు....

హిందూపురం ట్రాఫిక్ స్టేషన్‌లో పూర్తి స్థాయి సిబ్బంది ఉన్నా ఇబ్బంది తప్పడం లేదు. స్టేషన్‌లో ఎస్ఐలతో కలిపి 20 మంది సిబ్బంది ఉన్నారు. పట్టణంలో ప్రదాన కూడళ్లు ఆరు ఉన్నాయి. ఈ సర్కిళ్లలో సిబ్బంది ఉండి ట్రాఫిక్‌ను నియంత్రిస్తు విధులు నిర్వహిస్తే ఏలాంటి సమస్య ఉండదు. అయితే ఆయా సర్కిళ్లకు కేటాయించిన సిబ్బంది చెట్ల కింద, షాపుల్లో సేద తీరుతుంటారు. ఎస్ఐలు, సిఐలు పరిశీలనకు వచ్చే సమయంలో మాత్రం సర్కిల్‌లో ఉంటారు. ఒక ప్రణాళికను రూపొందించుకుని ట్రాఫిక్ పోలీసులు ముందుకు వెళితే పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఉండదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

రాళ్లపల్లిలో తాగునీటి ఇబ్బందులు

వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

సచివాలయం ముందు ఆందోళన

ప్రజాశక్తి గుడిబండ

మండల పరిధిలోని రాళ్లపల్లివాసులు నాలుగు నెలలుగా తాగునీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తమ సమస్యను సంబంధిత అధికారులు కానీ సర్పంచి గాని పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరుకు నిరసనగా గ్రామంలోని మహిళలు సోమవారం స్థానిక సచివాలయం ముందు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు తాగునీటి ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశ్యంతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఓ బోరును తవ్వించగా అందులో పుష్కలంగా నీరు లభ్యమయ్యాయని అఆన్నరు. అయితే అధికారులు, పాలకులు నిర్లక్ష్యం కారణంగా తాము నాలుగు నెలలుగా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పైప్ లైన్లు వేసి తద్వారా గ్రామానికి వీటిని సరఫరా చేయాల్సి ఉండగా అధికారులు, పాలకులు ఆ దిశగా చర్యలు తీసుకోలేదని విమర్శించారు. పైపులకు కొళాయిలు బిగించక పోవటంతో నీరు వృథాగా పోతున్నా సంబంధిత సర్పంచి గాని అధికారులను గాని పట్టించుకోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను పలుసార్లు వారికి వినించుకున్న నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారన్నారు. దీంతో విసుగుచెంది సచివాలయం ముందు ఆందోళన దిగామన్నారు. వారం రోజుల్లోపు అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని లేకపోతే గుడిబండ ఎంపీడీవో కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతోకూడిన వినతి పత్రాన్ని స్థానిక పంచాయతీ కార్యదర్శి గోవిందప్పకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు జయమ్మ, పద్మావతి, సుశీలమ్మ, కమలమ్మ, సరస్వతి, సునీత, భాగ్యమ్మ, కిష్టప్ప, రాజన్న, నాగరాజు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపు, ఓటమి సమానం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

విజేత జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న పరిటాల శ్రీరామ్

ఏ క్రీడలోనైనా గెలుపోటములను సమానంగా తీసుకోవాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాలశ్రీరామ్ పేర్కొన్నారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాప్తాడు, ధర్మవరం సూపర్ లీగ్ క్రికెట్ టోర్నీ ఫైనల్ పోటీలు సోమవారం జరిగాయి. ఫైనల్‌లో మల్లెనిపల్లి, గొట్లూరు జట్లు తలపడగా గొట్లూరు జట్టు విజేతగా నిలిచింది. దీంతో గొట్లూరు జట్టుకు పరిటాల శ్రీరామ్ చేతులమీదుగా ట్రోఫీని అందజేశారు. అనంతరం ఆర్గనైజర్స్ పణికుమార్, రాంపురంశీన, కేశగాళ్ల శ్రీనివాసులు,చిన్నూరు విజయ్ చౌదరి, బొట్టుకిష్ట, శంకర, అమరాసుధాకర్, తోటవాసుదేవ, కామెంటరీ శ్రీనివాసులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కమతంకాటమయ్య, చింతలపల్లి మహేశ్ చౌదరి, పురుషోత్తం గౌడ్, మేకలరామాంజినేయులు, నాగూర్ హుస్సేన్, బీమనేని ప్రసాద్‌నాయుడు, గోసల శ్రీరాములు, అత్తరహింబాషా తదితరులు పాల్గొన్నారు

బత్తలపల్లి ఇఒఆర్‌డిగా దివాకర్

బత్తలపల్లి : బత్తలపల్లి ఇఒఆర్‌డిగా దివాకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన నల్లచెరువు నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న విజయలక్ష్మి తాడిమర్రి మండలానికి బదిలీపై వెళ్లారు. ఆదేవిధంగా కలపల్లి పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తోన్న ఉమాదేవి సెలవుపై వెళ్లడంతో ఆమె స్థానంలో రాప్తాడు నుండి ఈశ్వరయ్య బదిలీపై ఇక్కడికి వచ్చారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నల్లచెరువు : మండల పరిధిలోని దేవి రెడ్డిపల్లి మోడల్ స్కూల్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు... తమిళనాడు రాష్ట్రం ధర్మపురి జిల్లా కరుపైన హల్లి గ్రామానికి చెందిన జ్యోతి మునిరాజి (33) బొలెరో వాహనంలో వేగంగా కదిరి వైపు వెళుతూ ముందు వెళ్తున్న లారీని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో బొలెరో వాహనం డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వరలక్ష్మి తెలిపారు.

బాలుడికి గాయాలు

ధర్మవరం టౌన్ : పట్టణంలోని చైతన్యస్కూల్ వద్ద ద్విచక్రవాహనం ఢీకొని ఓ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు... శాంతినగర్‌కు చెందిన గగనేశ్వరరెడ్డి సంజయ్ నగర్లో ఉన్న అమ్మమ్మ లక్ష్మీదేవి ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా చైతన్యస్కూల్ వద్దకు రాగానే పట్టణంలో నుంచి కదిరిగేటు వైపు ఓ గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్రవాహనంలో వచ్చి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో గగనేశ్వరరెడ్డికి తీవ్రగాయాలు కాగా స్థానికులు వెంటనే స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆస్పత్రికి తరలించారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ధర్మవరం టౌన్ : పట్టణంలోని నాగులబావి వీధికి చెందిన నాగభూషణ కుటుంబ కలహాలతో సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు... నాగులబావి వీధికి చెందిన నాగభూషణ కుటుంబ కలహాలతో కూరగాయల మార్కెట్ వద్ద గల అన్న క్యాంటిన్ ముందు ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ నాగభూషణకు ప్రథమ చికిత్స నిర్వహించారు. నాగభూషణ కూలిపనులుచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రొద్దం : మండలంలోని ఆర్. మరువపల్లి లోని పెనుగొండ పావగడ ప్రధాన రహదారిలో మహాత్మ జ్యోతిరావు బాపులే పాఠశాల వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. సోమవారం రొద్దం నూతన ఎస్సీ కాలనీకి చెందిన గోవిందు పావుగడ వైపు నుంచి ద్విచక్ర వాహనంలో వస్తుండగా వాహనం అదుపుతప్పి స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల ముందర ఉన్న కాంపౌండ్ వాల్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గోవిందు తలకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగస్వామి తెలిపారు. ప్రమాద విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నరసింహులు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతునికి ఒక భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

పెనుకొండ : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే శంకర్ నారాయణ పంపిణీ చేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన ముగ్గురికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.4,75,000 విలువ గల చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశ పరీక్షకు హాల్ టికెట్లు విడుదల

పుట్టపర్తి రూరల్: పుట్టపర్తి మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్షకు సంబంధించి విద్యార్థులకు హాల్ టికెట్లను విడుదల చేసినట్లు ప్రిన్సిపల్ రమేష్ బాబు తెలిపారు. ఈనెల 11వ తేదీన జగరాజుపల్లి ఆదర్శ పాఠశాల కేంద్రంలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు హాల్ టికెట్‌లో ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు పరీక్షకు 30 నిమిషాల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

పొగాకు వాడకాన్ని నివారిద్దాం

కొత్తచెరువు : పొగాకు వాడి జీవితాలను పాడు చేసుకోవద్దని డిప్యూటీ డిఎంహెచ్ఒ నివేదిత తెలిపారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కొత్త చెరువులో ఆస్పత్రి సిబ్బందితో ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకు వాడటం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ గౌరీదేవి, ఎంపిహెచ్ఇఒ కంబగిరి స్వామి, సూపర్‌వైజర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

విత్తన వేరుశనగ పంపిణీ

సోమందేపల్లి : మండల పరిధిలోని నాగినాయిని చెరువు, వెలగమాకులపల్లి, భూసయ్య గారి పల్లి రైతులకు గుడిపల్లి గ్రామ రైతు భరోసా కేంద్రంలో విత్తన వేరుశనగను అర్హులైన రైతులకు సోమవారం పంపిణీ చేశారు. ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం, వైసిపి కన్వీనర్ నారాయణరెడ్డి, సర్పంచులు గిరిజమ్మ నాగరాజు రావ్, అంజి నాయక్, పంచాయతీ కార్యదర్శి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో వేరుశనగ విత్తన కాయలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ బాలకృష్ణ, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్‌కు ముదిగుబ్బ విద్యార్థి ఎంపిక

ముదిగుబ్బ : మండలంలోని నాగులగుబ్బల ప్రభుత్వ ప్రాథమికపాఠశాలలో చదువుతున్న విద్యార్థి కలికిరి సైనిక స్కూలుకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఇటీవల జరిగిన సైనిక స్కూల్, రెసిడెన్షియల్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్షలలో ముదిగుబ్బ మండలం నాగుల గుబ్బలగ్రామానికి చెందిన ఎన్ మహిల్ ఎంపికయ్యారన్నారు. మహిల్ సైనిక స్కూల్ తో పాటు నవోదయ స్కూలుకు ఈ విద్యార్థి ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా ఈ ఏడాది పాఠశాలలో చదువుతున్న 12 మంది విద్యార్థులు బుక్కపట్నం, లేపాక్షి, టేకులేడు, గుడిబండ రెసిడెన్షియల్ స్కూలుకి ఎంపికైనట్లు తెలిపారు.

డయేరియాపై అవగాహన కల్పించండి

బత్తలపల్లి : ఆరోగ్య సిబ్బంది గ్రామాలలో ఇంటింటింటికి తిరిగి డయేరియా వ్యాధిపై విస్తతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ తేజశ్రీ పేర్కొన్నారు. సోమవారం బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంటెన్సిఫైడ్ డయేరియా కంట్రోల్ ఫోర్ట్ నైట్ (ఉధత అతిసార నియంత్రణ పక్షోత్సవాల) కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది నిర్వర్తించవలసిన విధుల గురించి వైద్యాధికారిణి డాక్టర్ తేజశ్రీ వివరించారు.

ఎన్ఎంఎంఎస్‌కు మోడల్ స్కూల్ విద్యార్థులు

ధర్మవరం టౌన్ : నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)లకు2022-23 విద్యాసంవత్సరానికి ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన 8 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఆపాఠశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ తెలిపారు. పాఠశాలలో 8వ తరగతి చదివిన ప్రణవి, రమ్యకుమారి, స్వాతి, సాహెంజ, కీర్తనబాయి, మౌకిక, మనుశ్రీ, జాన్మయి, వరుణ్ సందేశ్ ఎంపికయ్యారని ఆమె తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు నాలుగేళ్లపాటు ప్రతి ఏడాది రూ.12వేలు ఉపకారవేతనం అందుతుందని ప్రిన్సిపల్ తెలిపారు.

జాతీయ స్థాయి యోగా పోటీలకు లేపాక్షి విద్యార్థిని

వైష్ణవి

లేపాక్షి : మండల కేంద్రం లోని కస్తూరి బా పాఠశాల విద్యార్థిని వైష్ణవి జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. గోరంట్ల మండలం సింగిరెడ్డిపల్లికి చెందిన మహేష్, అమరావతి దంపతుల కూతురు వైష్ణవి లేపాక్షి కస్తూరిబా గాంధీ పాఠశాలలో 10వ తరగతి చదివింది. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఇచ్చిన శిక్షణ మేరకే రాష్ట్రస్థాయిలో నిర్వహించిన యోగా పోటీలలో పాల్గొని ప్రతిభ కనపర్చి జాతీయ స్థాయికి పోటీలకు ఎంపికైనట్లు విద్యార్థిని తల్లిదండ్రులు తెలిపారు.

ధర్నాను విజయవంతం చేయండి

ధర్మవరం టౌన్ : ధర్మవరంలో ఈనెల 7న జరిగేర్యాలీ, ధర్నాకు చేనేత కార్మికులు పెద్దఎత్తున తరలిరావాలని ఏపీ చేనేత కార్మికసంఘం తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటస్వామి, వెంకటనారాయణ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధు పిలుపు నిచ్చారు. స్థానిక కేశవనగర్లో సోమవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణంలో కొన్ని నెలలుగా చేనేత కార్మికల పరిస్థితి దర్భిష్టంగా తయారైందన్నారు. చేనేత కార్మికులు తీవ్ర సంక్షోభం నుండి బయటపడటానికి పోరాటానికి సిద్ధంకావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, వై.రమణ, గంగాధర్, శ్రీనివాసులు శ్రీనివాసులు, లోకేశ్, వెంకటనారాయణ, శేఖర, మంజు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

రౌడీయిజం నుంచి ధర్మవరాన్ని కాపాడుకుందాం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

రౌడీయిజం, దౌర్జన్యం నుంచి ధర్మవరాన్ని కాపాడుకుందామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 25,26 వార్డులలో ఆయన సేవ్ ధర్మవరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మవరంలో రోజురోజుకు రౌడీయిజం, దౌర్జన్యాలు మితిమీరి పోయాయన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో అభివృద్ధి మచ్చుకైనా కనిపించలేదన్నారు. ఏ వార్డుకు వెళ్లిన ప్రజలు సమస్యలను చెబుతున్నారన్నారు. వైసీపీ నాయకులైతే ఉత్తర ప్రగల్బాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. ధర్మవరంలో చేనేత పరిశ్రమ వైసీపీ పాలకుల అలసత్వం వల్ల తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిందన్నారు.

కూరగాయల వ్యాపారితో మాట్లాడుతున్న చిలకం మధుసూదన్‌రెడ్డి

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నాణ్యమైన వేరుశనగ పంపిణీ చేయాలి : సిపిఎం

చిలమత్తూరు : ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సబ్సిడీ వేరుశనగ నాశిరకంగా ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్ విమర్శించారు. నాణ్యమైన వేరుశనగశనగ పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ చిలమత్తూరు ఆర్‌బికె ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు పంపిణి చేసే వేరుశనగ నాశిరకంగా ఉందన్నారు. ముందస్తుగా రైతులతో డబ్బులు కట్టించుకొని తర్వత వేరుశనగ పంపిణీ చేయడంతో రైతులు గతిలేని పరిస్థితులలో వేరుశనగను ఇంటికి తీసుకెలుతున్నారన్నారు. ఒక బస్తాకు 3 కేజీలకు పైగా రాళ్ల దర్శనం ఇస్తున్నాయని అన్నారు. ఆర్‌బికెల్లో మొలక శాతం పరిక్షించిన తర్వత వేరుశనగ పంపిణీ చేయాలనన్నారు. చాల చోట్ల అసలు మొలక శాతం పరీక్షలు నిర్వహించలేదని అన్నారు. రైతులను ఈ రకంగా మోసం చేయడం సరికాదని అన్నారు. వెంటనే నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయశాఖ అధికారి వంశీకృష్ణకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామచంద్ర, వెంకటేష్, నారాయణప్ప, శేషాద్రి, సూర్యనారాయణ,అమరప్ప తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘంలో బదిలీలు

హిందూపురం : సాధారణ బదలీల్లో భాగంగా హిందూపురం పురపాలక సంఘంలో నలుగురు బదిలీపై వెళ్లగా ఆరుగురు ఇతర పురపాలక సంఘాల నుంచి ఇక్కడికి వస్తున్నారు. ఇక్కడ విధులు నిర్వహించిన డిఇఇ నీరజ, ఎఇ సురేష్, ఆర్ఒ రంగారావు, శానిటరి ఇన్స్‌పెక్టర్ నెట్టికల్లు బదిలీ అయ్యారు. అయితే ఇతర పురపాలక సంఘాలను నుంచి అసిస్టెంట్ కమిషనర్‌గా రాంభూపాల్ రెడ్డి, డిఇఇలు వెంకటరమణ, బాలసుబ్రమణ్యం, ఎఇలు వాని, జనర్దాన్, శానిటరి ఇన్‌పెక్టర్‌గా శంకర్‌ను నియమిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా సోమవారం అసిస్టెంట్ కమిషనర్ రామ్‌భూపాల్ రెడ్డి, శానిటరి ఇన్స్‌పెక్టర్ శంకర్ బాధ్యతలు స్వీకరించారు.

సమస్యలపై కలెక్టర్‌కు వినతి

అమరాపురం : అమరాపురం మండలంలో నెలకొన్న పలు సమస్యలను ఆ మండల టిడిపి నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. మడకశిర నియోజకవర్గ కేంద్రంలోని ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో టిడిపి అమరాపురం మండల కన్వీనర్ గణేష్ ఆధ్వర్యంలో నాయకులు పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. అమరాపురం నుండి కర్నాటక బార్డర్ వరకు జరుగుతున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులపై ఫిర్యాదు చేశారు. గత ఏడాది వేరుశనగ పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. మండలానికి రెగ్యులర్ తహాశీల్దార్‌ను నియమించాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం సులభ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలన్నారు. తమిడేపల్లి పంచాయతీని వాల్టాచట్టం నుంచి మినహాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయకుమార్, జయరాం, రఘు యాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పుట్టపర్తి శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరించే కరపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ దాదాపు 98 శాతం నెరవేర్చారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 25 వేలు ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగవంతంగా అవుతున్నాయన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వచ్చే వర్షాకాలంలో 10 లక్షల మొక్కలు పెంచడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, వైస్ చైర్మన్లు శ్రీలక్ష్మి నారాయణరెడ్డి, తిప్పన్న, నెడ్ క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, రిషికేశవరెడ్డి, కౌన్సిలర్లు పవన్ కుమార్, సాయి గీత, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

కదిరిలో ర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బత్తలపల్లిలో మొక్కలు నాటుతున్న దృశ్యం

కదిరి టౌన్ : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించే ర్యాలీని ఎమ్మెల్యే సిద్ధారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.కదిరి మున్సిపాలిటీని ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దే విధంగా సంకల్పించాలన్నారు. పర్యావరణానికి ఆటంకం కలిగించే ఏ ఒక్క పనిని ప్రోత్సహించకుండా ఎక్కడికక్కడ ప్రజలలో అవగాహన తీసుకురావాలని సూచించారు. నేటి నుండే ప్లాస్టిక్ వాడకాన్ని వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరూ కూడా ఎవరికి వారు వాడకూడదని దీక్ష పూనాలన్నారు. పేపర్ బ్యాగులు , బట్ట బ్యాగులు వాడే విధంగా ప్రజలను ప్రోత్సహించాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, శానిటరీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బుక్కపట్నం : ప్రతి ఒక్కరూ చెట్లను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చంద్ర మోహన్ తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో సిల్క్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ విజయభారతి, అధ్యాపకులు ఆదినారాయణ, దస్తగిరి, నాగేంద్ర, వెంకటేష్, రాజశేఖర్ బోధినేతర సిబ్బంది పాల్గొన్నారు.

పెనుకొండ : పట్టణంలోని శ్రీసత్య సాయి డిగ్రీ కళాశాలలో సోమవారం ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆదిశేషారెడ్డి ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరిబాధ్యత అని అన్నారు. ఈసందర్భంగా కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎఒ కేశవయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ అశోక్,అధ్యాపకులు వినోద్, జంశీర్, సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

గోరంట్ల: పట్టణంలో ఎస్పీవీఎం డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ భక్తవత్సలం పర్యావరణం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కవితా, శంకర, లక్ష్మి, నాగశ్వేత, ఎన్ఎస్‌పిఒలు ఆజాద్, రఘునాథ్ రెడ్డి, బాల మోహన్ విద్యార్థులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : కాలుష్య నివారణకు విరివిగా చెట్లను నాటాలని ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ ప్రమీల అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండలంలోని పలు గ్రామాలలో చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో వాయుకాలుష్యం విపరీతంగా పెరిగిపోతోందని, దీని వలన ఓజోన్ పొర దెబ్బతింటుందని అన్నారు. విపరీతమైన ప్లాస్టిక్ వాడడం కూడా చెట్లు పెరగకుండా పోతున్నాయన్నారు. చెట్లను పెంచుదాం పర్యావరణాన్ని కా పాడుదాం అనిపిలుపునిచ్చారు. అంతకు ముందు ముష్టూరు, మాల్యవంతం, కోడకండ్ల, దంపేట్ల, పత్యాపురం గ్రామాలలో 130మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కరుణాకరనాయుడు, ఎటిఎల్ రుక్మాంగద, ఎస్టీఎల్‌లు వనజ, కావేరమ్మ, సిఒలు నాగరాజు, తిమ్మరాజు, వెంకటేషు, మహిళా మండలి సమాఖ్య లీడర్లు నాగలక్ష్మి, లలితమ్మ, కాశమ్మ, రాధ, జయలక్ష్మి, దంపెట్ల సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : పర్యావరణాన్ని పరిరక్షిద్దామని ఆర్టీసీ డీఎం మోతిలాల్‌నాయక్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో డీఎంతోపాటు సిబ్బంది మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ వెంకటేశులు, టీఐ-3 శ్రీరాములు, హెడ్ క్లర్క్ ప్రేమకుమార్, అకౌంటెంట్ ఓబుళేశు తదితరులు పాల్గొన్నారు.

కెహెచ్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో : స్థానిక ప్రభుత్వ కెహెచ్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గోపాల్నాయక్‌ఆధ్వర్యంలో ప్రపంచం పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో సోమవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి, అధ్యాపకులు షమీవుల్లా పావని, మోహన్‌రెడ్డి, పుష్పావతి, ఆనంద్, వైస్వామి తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజశ్రీ, సిహెచ్ఒ రాజశేఖర్, పర్యవేక్షకులు వేమారెడ్డి, చంద్రశేఖరరెడ్డి, స్టాఫ్ నర్సులు సుకన్య, మంజుల , ఫార్మసిస్ట్ సరస్వతి, నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

రొద్దం. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని టింబక్టివ్ కలెక్టివ్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బబ్లు గంగోలి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరిబాధ్యత అని అన్నారు. ఈసందర్భంగా తొమ్మిది రకాలకు చెందిన 300 మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో చెన్నై కొత్తపల్లి పెనుగొండ రామగిరి రొద్దం మండలాల నుండి సొసైటీ డైరెక్టర్లు, యువత వనరు సంరక్షణ సభ్యులు కల్పవల్లి, సొసైటీ సిఇఒ చిరంజీవి, చిగురు కోఆర్డినేటర్ రామన్న తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి : బాల కార్మికవ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తున్నామని బాల కార్మిక నిర్మూలన అధికారి రమణ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హోటళ్లను, బేకరీలను, వివిధ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూపురం పరిధిలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ షర్ఫుద్దీన్, మహిళాపోలీసులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత సమాజంలో అందరిపైనా ఉందని పుట్టపర్తి ఆర్టీసీ డిపో మేనేజర్ ఇనయ తుల్లా పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా డిపో గ్యారేజీలో సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు, మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి యం మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలన్నారు. మానవుల మనుగడకు చెట్లు చాలా ముఖ్యమన్నారు. ప్రతి మనిషి ఒక్క మొక్క నాటి పరిరక్షిస్తే పర్యావరణాన్ని కాపాడిన వారు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో డిపోలోని అన్ని ఉద్యోగుల యూనియన్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

హిందూపురంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

మొక్కలు నాటిని టిడిపి నాయకులు : జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో పలుచోట్ల టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవ మనుగడకు గాలి, నీరు, నేల, ఆహారం అవసరమని అందుకు విరివిగా మొక్కలు నాటి పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు హరినాథ్ చౌదరి, నరేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని ఐకెఐ చైర్మన్ వరదరాజులు అన్నారు. ఈ మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం సదరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఐసిఏఐ) ఆధ్వర్యంలో చిలమత్తూరు లోని సచివాలయం, గ్రంథాలయం, ప్రాథమిక పాఠశాల, ప్రార్థనా మందిరాలు వద్ద దాదాపు 250 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సదానందయ్య,రత్న గుప్త, బాలాజీ గణేష్, వెంకటేష్ బాబు, టేకులోడు ఇంతియాజ్, ఫయాజ్, బాలాజీ, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

హిందూపురం : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అనిఎస్‌డిజిఎస్ కళాశాల కార్యదర్శి బైసాని రాంప్రసాద్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఎస్‌డిజిఎస్, ఎన్ఎస్‌పిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలతో పాటు వివిధ కళాశాలల్లో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా బైసాని రాంప్రసాద్, మహిళా కళాశాల ప్రిన్సిపల్ తిరుమలమ్మ మాట్లాడుతు భవిష్యత్తు తరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించాలన్నారు. ఎ ప్లాస్టిక్ వినియోగం, శానిటేషన్ పై ప్రజల్లో అవగాహన పెరిగిందని, ఇంకా పెంచాల్సిన అవసరముందని అన్నారు. ఇఎస్‌డిజిఎస్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు చంద్రమోహన్, ప్రిన్సిపల్ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ సిఒ రాజన్న, ఎన్‌సిసి అధికారి ఫణింద్ర, అధ్యాపకులు అశ్వర్థనారాయణ, డాక్టర్ శ్రీనివాస్ మూర్తి తదితరులు పాల్గొన్నారుజ మహిళా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు నంబూరి సుమంత్, ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్ నందిని, పర్యావరణ పరిరక్షణ ప్రేమికులు బాస్కర్ నాయుడు, భాస్కర్ రెడ్డి, డాక్టర్ శ్రీధర్, వెంకటేశులు, భోజప్ప, యశోదరాణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పార్వతమ్మ, సుమంగళి తదితరులు పాల్గొన్నారు. సప్తగిరి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శివశంకర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ పిఒలు పార్థసారథి, కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.